క్లుప్తంగా

వల్లూరమ్మ ఆలయానికి రూ.11 లక్షల ఆదాయం


వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో దేవదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకుడు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిచగా రూ.11 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రమేష్ తెలిపారు. ఈఓ మాట్లాడుతూ దేవస్థానంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు, రవిక గుట్టలు ఏడాది పాటు పోగు చేసుకునే హక్కునకు వేలం నిర్వహించామన్నారు. వేలంలో రూ.11,15,000 ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ జూనియర్ సహాయకులు మోహనరావు, పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

పీసీపల్లి: పంచాయతీల అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారంశిక్షణ ఇచ్చారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా 18 గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈఓపీఆర్డీ మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు

పామూరు: గ్రామ పంచాయతీల అభివృద్ధికి పక్కా ప్రణాళిక రూపొందించాలని ఎంపీడీఓ బొలినేని సురేష్, ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ 2025–26 ఆర్థిక సంవత్సర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఎస్‌లు, డిజిటల్ అసిస్టెంట్, వీఓఏలకు శిక్షణ నిర్వహించారు. వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, ఈఓపీఆర్డీ కేఎల్.శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పోలినేని శ్రీను, పీఎస్ గంగిరెడ్డి అరవిందారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కొండపి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జీపీడీపీఐ నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక తయారీ గురించి శిక్షణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

సింగరాయకొండ: గ్రామాభివృద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ డి.జయమణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణలో ఆమె పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

టంగుటూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వేలం కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛతా పఖ్వాడా కింద బుధవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం కేంద్రం ఆవరణలో మొక్కలు నాటడం, పొగాకు రైతులకు నీడనిచ్చే, కల్పనిచ్చే, ఇతర జాతి మొక్కలు అందించారు. వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పీసీపల్లి: వైరల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మంజుల అన్నారు. మండలంలోని నేలపాటిపల్లి గ్రామంలో జ్వరాలు విజృంభించడంతో గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని అందరికీ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మురుగు నీరు ఎక్కడా నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. జ్వరాలు అదుపులోనికి రాకుంటే మరో రెండు రోజులు ఇక్కడ వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. సూపర్‌వైజర్ జకరయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ఎక్కిస్తే చర్యలు

కొండపి: వాహనదారులు పరిమితికి నుంచి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ సోమశేఖర్ అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలు, రైతులు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు నిబంధనలు పాటించాలన్నారు. కూలీలను తీసుకొని వెళ్లే క్రమంలో ట్రాక్టర్లో, ఆటోల్లో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. రైతులు పొలాలకు తీసుకుని వెళ్లే కూలీలను ట్రాక్టర్ సైడ్ డోర్లపై కూర్చోబెట్టరాదని సూచించారు. విద్యార్థులను చేరవేసే ఆటోలు విధిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

బాలిక కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

టంగుటూరు: ఉపాధ్యాయుడి చేతిలో లైంగిక దాడికి గురైన బాలిక కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. బాధిత బాలిక కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. దళిత విద్యార్థిని లైంగిక దాడి ఘటనలో మూడు రోజులు కేసు నమోదు చేయకుండా అలసత్వం ప్రదర్శించి కేసు తారుమారుకి పోలీసులు ప్రయత్నించారన్నారు. కీచక ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

అద్దె భవనాల్లో అగచాట్లు


పామూరులోని అంకాళమ్మవీధి అంగన్‌వాడీ కేంద్రం


పామూరులోని ఆకులవీధి అంగన్‌వాడీ కేంద్రం

- నియోజకవర్గంలో 155 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో శాశ్వత భవన నిర్మాణాలు ప్రారంభం
- కూటమి ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులు
- అద్దె భవనాల్లో కనీస వసతులూ అంతంతమాత్రమే
- ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులు

పామూరు:

అంగన్‌వాడీ కేంద్రాలు వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా 5 ఏళ్ల లోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించి మాతా శిశుమరణాలను నివారించేందుకు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ఏళ్ల తరబడి ఈ కేంద్రాలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగాయి. కానీ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అంగన్‌వాడీలపై ప్రత్యేక దృష్టి సారించింది. అంగన్‌వాడీలకు సొంత భవన నిర్మాణాలు ప్రారంభించింది. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్మాణాలు నిలిచిపోయాయి. అసలు ఆ భవన నిర్మాణాలు తిరిగి ప్రారంభిస్తారో కూడా తెలియని పరిస్థితి. ప్రస్తుతం నియోజకవర్గంలో 57 భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి.

కొర భవనాలతో అవస్థలు

అంగన్‌వాడీ కేంద్రాలు చాలీచాలని అద్దెభవనాలు, రేకుల షెడ్లలో కొనసాగుతుండటంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడక తప్పడంలేదు. దీంతో ఆయా ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆశించిన మేర అంగన్‌వాడీ సేవలు అందని పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో 2 ప్రాజెక్టుల్లో మొత్తం 6 మండలాలు ఉండగా కనిగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 3 మండలాలు కనిగిరి, పామూరు, పీసీపల్లి ఉన్నాయి. అదేవిధంగా వెలిగండ్ల ప్రాజెక్ట్ పరిదిలో వెలిగండ్ల, హనుమంతునిపాడు, సీఎస్ పురం మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో రూ. 2 వేలు, అర్బన్ ప్రాంతాల్లో రు.4 వేలదాకా బాడుగ ప్రతి నెలా చెల్లిస్తున్నారు.

ప్రాజెక్ట్ పేరు	అంగన్‌వాడీ కేంద్రాలు	సొంత భవనాలు	అద్దె భవనాలు	అద్దె లేనివి
కనిగిరి	238	106	103	29
వెలిగండ్ల	205	107	52	46

వసతులు లేక ఇబ్బందులు

నియోజకవర్గంలో ఉన్న చాలా అంగన్‌వాడీ కేంద్రాల్లో గాలి, వెలుతురు, ఇతర కనీస వసతులు సరిగా లేని ఇరుకు గదుల్లో కేంద్రాలు నిర్వహిస్తుండటంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతం. కొన్నిచోట్ల నీటి సదుపాయం, మరుగుదొడ్లు వసతులు సరిగాలేవు. దీంతో కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కేంద్రాలచుట్టూ పరిసరాలు కూడా సరిగా లేకపోగా మరికొన్ని కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఇక్కట్లు తప్పవని అటు పిల్లల తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు భావిస్తున్నారు.

సొంత భవనాలకు కృషి:



కనిగిరి, వెలిగండ్ల ప్రాజెక్టల పరిదిలో 155 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 57 నూతన భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. నూతన భవనాల నిర్మాణానికి కొన్ని గ్రామాల్లో, మండల కేంద్రాల్లో స్థలాలులేక ఇబ్బందులు పడుతున్నాం. అన్ని కేంద్రాలకు సొంతభవనాల నిర్మాణంకోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపాం.

పి.సరోజిని, సీడీపీఓ

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి:



చిన్నారులు చదువుకునే అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు చాలా ఉన్నాయి. సొంతభవనాలు లేకపోవడంతో పాటు ఉన్న అద్దె భవనాల్లోకూడా వసతులలేమి అధికంగా ఉంది. దీనిపై ప్రభుత్వం స్పందించి అన్ని వసతులతో కూడిన సొంతభవనాలు నిర్మించి అంగన్‌వాడీలను నూతన ఒరవడితో తీర్చిదిద్దాలి.

కె.మాల్యాద్రి, సీపీఎం మండల కార్యదర్శి, పామూరు

ఘనంగా బాలల దినోత్సవం


సీఎస్‌పురంలో నెహ్రూచిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ, ఉపాధ్యాయులు


వల్లూరులో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ దేవసేన కుమారి


కొండపి: నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పాఠశాల సిబ్బంది


పామూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, ఎంఈఓ, నాయకులు


కనిగిరి: ప్రతిజ్ఞలో ఎంపీడీఓ, ఎంఈఓ, అధికారులు


కొండపి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినీలు


మాట్లాడుతున్న ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి

కనిగిరి రూరల్: బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బాలల దినోత్సవంలో ఆర్డీఓ కేశ వర్దన్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహ రహిత, బాల కార్మిక రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్యతోనే బాలలకు బంగారు భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను పాఠశాలకు పంపించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బాలల హక్కులు, బాలల సంక్షేమ పథకాల గురించి వివరించారు. తొలుత ఆర్డీఓ బంగారు బాలోత్సవాలు, బంగారు బాల్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓలు యువీ నారాయణరెడ్డి, జి.సంజీవి, ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. మండలంలోని కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో ఎంపీడీఓ ఎస్‌వీఎల్ హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలు డీవీ సబ్బారావు, యువీ నారాయణరెడ్డి, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు కార్తీక వనభోజనోత్సవాల్లో పాల్గొన్నారు. హెచ్‌ఎం కె.భ్రమరాంభ పాల్గొన్నారు. స్థానిక ఐకిడ్స్ పాఠశాలలో విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. డైరక్టర్ ఎస్‌కే రజీయా, ప్రిన్సిపాల్ ఎస్‌కే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: మండలంలో కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు వి.సూచనకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలల దినోత్సవం ప్రత్యేకతను, నెహ్రూ గురించి వివరించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టంగుటూరు: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో, ఆలకూరపాడు ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌ఆర్‌ఐ శ్రీనివాసులు ట్రస్టు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొండపి: విద్యార్థులు భావితరానికి వారధులని ఎంఈఓ సురేఖ అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో బంగారు బాల్యం కార్యక్రమంలో పాల్గొన్నారు. బాల కార్మిక నిర్మూల, బాల్య వివాహాలు అరికట్టడం, లైంగిక వేధింపు నిర్మూలన, బాల బాలికల ఆరోగ్య సంరక్షణ గురించి వివరించారు. ఎంపీడీఓ రామాంజనేయులు, సీడీపీఓ మాధవీలత, సూపర్‌వైజర్ విక్టోరియా రాణి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): యువత నెహ్రూ అడుగుజాడల్లో నడవాలని ఎంపీడీఓ యం.రంగసుబ్బరాయుడు, ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. బాలలదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, ఎంపీపీఎస్, జెడ్పీహెచ్‌ఎస్‌తో పాటు శీలంవారిపల్లెలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్లస్‌లో నెహ్రూ చిత్రపటానికి ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, హెచ్‌యం ఖాదరున్నీసాబేగం, నాగినేని తిరుపతయ్య, పలువురు ఉపాధ్యాయులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఎస్ వి.బ్రహ్మానందరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ పాల్గొన్నారు.

పామూరు: బాలోత్సవ్-బంగారు బాల్యం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంపీడీఓ బొలినేని సురేష్, ఎంఈఓ గరికపాటి కుణకుమారి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జెడ్పీహెచ్‌ఎస్‌లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాల్య వివాహ రహిత రాష్ట్రంలో భాగస్వాములమవుతామని ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈఓఆర్డీ కేఎల్.శ్రీనివాసరావు, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు నాయబ్‌రసూల్, గుత్తి కొండలరావు, హెచ్‌ఎం రామస్వామి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: బాలల దినోత్సవంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, రమణారెడ్డి, నాలి వెంకటేశ్వర్లు,నాగయ్య, రామయ్య, వెంకట్రావు, రోహిణ, భాగ్యలక్ష్మి, నారాయణమ్మ, లీలావతి పాల్గొన్నారు.

పీసీపల్లి: నేటి బాలలే రేపటి పౌరులని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బాలికల వికాసానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి బాలికలతో బాల్యం ప్రతిజ్ఞ చేయించారు. హెచ్‌ఎం తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: బాలికలు బాగా చదివి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని పీహెచ్ మెడికల్ అధికారి దార్ల సందీప్‌కుమార్ అన్నారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాల్లో బాంగారు బాట కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమన్నారు. అనంతరం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఎస్ఓ అంజమ్మ, సీహెచ్ఓ చెన్నయ్య, టీచర్లు పాల్గొన్నారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హెబ్సిబాను శాలువాతో సత్కరించారు. మండల, గ్రామస్థాయి అధికారులు, పాల్గొన్నారు.

సింగరాయకొండ: వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ పద్మజ అన్నారు. పాతసింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ చిమట సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

సింగరాయకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.సిపోరా ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు డీవీఎస్ ప్రసాద్ తెలిపారు. అండర్-17 బాల బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు గత నెల 27 నుంచి 29వ తేదీ వరకు అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగాయి. పోటీల్లో ప్రతిభ కనబరచిన సిపోరా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్సింగ్‌పూర్‌లో జరిగే జాతీయస్థాయిలో పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్య వివరించారు. సిపోరాను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

నాణ్యమైన సరుకులు వినియోగించాలి


టంగుటూరులో ఆయిల్ దుకాణంలో తనిఖీలు చేస్తున్న జిల్లా ఆహార భద్రత అధికారి ప్రభాకర్

టంగుటూరు: ప్రజలకు అందించే ఆహార పదార్థాల్లో నాణ్యమైన సరుకులు వినియోగించాలని జిల్లా ఆహార భద్రతా అధికారి గరికిపాటి ప్రభాకర్ దుకాణదారులకు సూచించారు. టంగుటూరులోని పలు దుకాణాలు, రెస్టారెంట్‌లలో ఆహార భద్రతా అధికారులు గురువారం దాడులు చేశారు. ఈ సందర్భంగా కల్తీ నూనె విక్రయిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర ఆయిల్ దుకాణంపై దాడి చేశారు. శాంపిళ్లు సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నామని, కల్తీ జరిగిందని తేలితే దుకాణం సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఛాయ్ జంక్షన్ టీ దుకాణంలో కాఫీ, టీ పొడులను పరిశీలించి శాంపిళ్లు సేకరించారు. దాడుల విషయం తెలుసుకున్న పలువురు హోటళ్లు, స్వీట్ షాపులు, కర్రీ పాయింట్ నిర్వాహకులు దుకాణాలు మూసేసి అధికారులు వెళ్లిన తరువాత తిరిగి తెరిచారు.


కార్యకర్తలను పరిశీలిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్

కార్యకర్తలకు అండగా ఉంటా

టంగుటూరు: పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని కాకుటూరివారిపాలెంలో పలువురు కార్యకర్తలను ఆయన పరామర్శించారు. గ్రామ నాయకుడు గడిపూడి బ్రహ్మయ్య తండ్రి పోలయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కండే వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. వల్లూరు మాజీ సర్పంచ్ కుందం హనుమారెడ్డిని సురేష్ పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, రాష్ట్ర బీసీ విభాగం జోన్ – 5 ఇంఛార్జి బొట్ల రామారావు, పుట్టా వెంకట్రావు, తొట్టెంపూడి సురేష్, మార్పూరి వెంకట్రావు, తక్కెలపాటి సుధాకర్, దుగ్గిరాల పేర్రాజు, శ్రీపతి విజయ్, పందిటి ఆశోక్, సనగత కోటి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర అందించాలి


రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

కొండపి: రైతులకు గిట్టుబాటు ధర అందించాలని సీపీఎం జిల్లా నాయకుడు కేజీ మస్తాన్ అన్నారు. ప్రజా పోరులో భాగంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రవికి రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులపై అదనపు చార్జీలు రద్దు చేయాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ శాఖలో ఖాళీ ఉద్యోగుల భర్తీ వెంటనే చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొండయ్య, సుధాకర్, చిన్న బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, వందనం, పిచ్చయ్య, ఆదాము, రవి బ్రహ్మయ్య, సూరిబాబు, మల్లికార్జునరావు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనధికార బ్యారన్లు నిర్మిస్తే చర్యలు


మాట్లాడుతున్న బోర్డు వేలం నిర్వాహణ అధికారి కోటేశ్వరరావు

కనిగిరి రూరల్: పొగాకు రైతులు అనధికార బ్యారన్‌లు నిర్మిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పొగాకు బోర్డు వేలం నిర్వాహణ అధికారి బి. కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని చాకిరాల, కమ్మవారిపల్లి గ్రామాల్లో పొగాకు పంట నియంత్రణ, నారుమళ్ల యాజమాన్యం, అంతర్ సేద్యం, పొగ నాట్లు విడుపులు, నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. పొగాకు రైతులు ప్రత్యామ్నయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు వెంకటరావు, శ్రీనివాస్, ప్రసాద్, ప్రత్యుషా, మహారాణి, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

23న సాగునీటి సంఘాలకు ఎన్నికలు


ఓటర్ల జాబితాలను ప్రచురణ చేస్తున్న వీఆర్వోలు

కనిగిరి రూరల్: సాగునీటి సంఘాల ఎన్నికలు ఈ నెల 23న జరిగనున్నట్లు అధికారులు వెల్లడించారు. 20వ తేదీ చివరి పబ్లికేషన్ నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. ఈమేరకు తహసీల్దార్ చింతలపూడి అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగే అన్ని సచివాలయ పరిధిలో ఫారం డీ, ఫారం ఐ ఓటర్ల జాబితాలను ప్రచురణ చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 53 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా, ఒక మీడియం ఇరిగేషన్ చెరువు(మోపాడు) ఉంది. 100 ఎకరాల సాగు ఆయకట్టు ఉన్న చెరువులన్నింటిలోనూ ఎన్నికలు జరుగుతాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. కనిగిరిలో 13, హెచ్‌ఎంపాడులో 3, వెలిగండ్లలో 8, పీసీపల్లిలో 10, సీఎస్‌పురంలో 12, పామూరు 7 (మైనర్), ఒక మీడియం ఇరిగేషన్ చెరువులకు ఎన్నికలు జరగనున్నాయి.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా


ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

టంగుటూరు: ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతోకూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సీపీఎం టంగుటూరు ఏరియా కమిటీ కన్వీనర్ టి. రాము మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న ప్రభుత్వాలు పట్టించు కోకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లాలో వెలిగొండ, సంగమేశ్వరం ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లెలమూడి ప్రాజెక్టు వద్ద ఇసుక మేటను తొలగించాలన్నారు. టంగుటూరు లోని రాగాయకుంట 26 ఎకరాలను మంచి నీటి చెరువుగా మార్చాలన్నారు. వి. మోజెస్, టి వెంకటరావు, ఎస్‌కే మీరాస్, టి సుబ్బారావు ఎం. యానాది, టి.పాపారావు, ఎం. కోటయ్య, ఎల్. కొండయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


దుకాణాలను తనిఖీ చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్

కనిగిరి రూరల్: హోటళ్లు, బేకరీలు, దుకాణదారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే నాయబ్ రసూల్ అన్నారు. పట్టణంలోని పలు దుకాణాలను, బేకరీలను గురువారం ఆయన పరిశీలించారు. కాలం చెల్లిన పదార్థాలను అమ్మరాదని, హోటళ్ల దుకాణాల, బేకరీల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలను రోడ్లపై వేయకుండా కార్మికుల చేతికి ఇవ్వాలని, మున్సిపల్ రిక్షా, ట్రాక్టర్‌లలో వేయాలన్నారు. రోడ్లపై వ్యర్థాలను వేస్తే తగిన అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

మర్రిపూడి: మండలంలోని కాకర్ల అంగన్‌వాడీ విద్యార్థులకు డాక్టర్ సాయి తేజ వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లు అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతదేహానికి అంతిమ సంస్కారాలు

కనిగిరి రూరల్: ఇటీవల నారపరెడ్డిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుర్తు తెలియని మృతదేహానికి గురువారం మానవతా సంస్థ ఆధ్వర్యంలో అంతిమసంస్కారాలు నిర్వహించారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం ఎస్సై టి.శ్రీరాం మానవతా సంస్థకు సంప్రదించగా వారు అంతిమసంస్కారాలు నిర్వహించారు. కమిటీ నాయకులు తానిగుండాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి అరుణోదర్, వెన్నా శ్రీను, కోమటి గుంట్ల బాబురావు, పసుపులేటి వాణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి

కొండపి: రైతులు తప్పనిసరిగా ఈ యాప్‌లో పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని కట్టావారిపాలెం, నేతివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు టి. వెంకటనారాయణ, డి. శ్రీను, రైతులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా రాజ్యలక్ష్మి

సీఎస్‌పురం(పామూరు): సీపీఎం మండల కార్యదర్శిగా ఊసా రాజ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఎం మండల నూతన కమిటీ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా ఊసా వెంకటేశ్వర్లు, మారంరెడ్డి రత్నారెడ్డి, బక్క జేసురత్నం, దోలా తిరుపతయ్య, అంకేపల్లి వెంకటేశ్వరరెడ్డి, పాదిలి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక


వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

టంగుటూరు: మండలంలోని తూర్పు నాయుడు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా 3ఏ సైడ్ వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వీ సుధారాణి తెలిపారు. క్రీడాకారులు ఈ నెల 17వ తేదీ అన్నమయ్య జిల్లా పీలేరులో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నారు. 3ఏ సైడ్ వాలీబాల్ అధ్యక్షుడు పులిచెర్ల సురేష్ పాల్గొన్నారు.